# అందరూ దొంగలే

ఆ రోజు బుధవారం. సుమారు 10 గంటలవుతోంది. నేనప్పుడే గ్రంథాలయంనుంచి యింటికి తిరిగి వచ్చేను. నేను బాసలో ఎక్కడికో వెళ్లానని మానాన్నగారు బజా బజా తిట్టి అప్పుడే భోజనానికి కూర్చున్నారు. ఈసంగతి అర్జంటు టెలిగ్రాములాగ నేను యింకా ఇంటిలో తిన్నగా అడుగయినా పెట్టకుండా మా తమ్ముడి ద్వారా అందింది. కనపడితే కోపం హెచ్చుతుందనే భయంతో నేను వంటింట్లోకి వెళ్ళి కూర్చున్నాను.

మా యింట్లో ఓ వంద మామిడికాయలకావుంది. అవి ముగ్గినయి. వాటికోసమని మే మప్పుడే రెండు రోజులనుండి ఎదురుచూస్తున్నాము.

అవి అమ్మ పంచుతుంటే మా కన్యాయం జరుగుతూవుందని నాన్నగారితో ఫిర్యాదు చేయడంవల్ల, ఆ రోజు మానాన్నగారే మామిడిపళ్లు పంచుతున్నారు

మేముచిన్న పెద్ద, ఆడ, మొగ అందరూ కలసి మొత్తం దశకి జేరేము. నాన్నారు తలా ఒక తొమ్మిదిపళ్ళు ఇచ్చి, పందొమ్మిది

శ్రీ దంతులూరి

పళ్లను తనకు చుట్టాలకు, అతిథులకు అట్టే పెట్టుకున్నారు మనిషి కెన్నెన్ని యిచ్చారో మా తమ్ముడు గట్టిగా అరవడంవల్ల నాకు తెలిసిందిగాని మిగతా వివరాలేమీ తెలియలేదు.

మానాన్నగారి భోజనం పూర్తి అవడం, ఆయన పడుకోటానికి వెళ్లడం జరిగాయి. వెంటనే నేను గబగబ వచ్చి నావాటా మామిడిపళ్లు దాచేసుకున్నాను అమ్మ నాకు, అన్నయ్యకు వడ్డన చేసింది. మేము భోజనాలకు కూర్చున్నాము ఇంకా మా బొజ్జన్నయ్య పులుసూ అన్నంలో వుండగానే నేను భోజనం పూర్తిచేసి యింట్లోకి వెళ్ళేను. మెల్లిగా నా కాయల్లోని చిన్నకాయ ఒకటి ఏరి మా అన్నయ్య కాయల్లో పెట్టి, వాటిలో నుండి ఒక పెద్దకాయ తెచ్చుకున్నాను

అన్నయ్య భోజనం పూర్తి అయింది. తిన్నగా తన పళ్లవద్దకు వెళ్లి పరీక్షిస్తున్నాడు. ఉన్నట్టుండి వాడొక్క-సారిగా 'అమ్మా' అని గావుకేక పెట్టాడు

'ఏరా పెద్దబ్బాయి కేకేశావు?' అంటూ అమ్మవచ్చింది

'అమ్మా నరిసిగాడికాయ లొక సారిలా తెమ్మనవే',

'ఎందుకురా?'

'తెమ్మనుమరీ ఎందుకో నీకే చూపెడతాను'

'ఏరా, నరిసీ నీ కాయ లిలా పట్రారా' అంది

వెళ్లి జల్లిడ జల్లిడపళ్ళంగా తీసుకొచ్చేను. (మా అమ్మ నావాటా పళ్లు జల్లిడలో పెట్టియిచ్చింది.)




అంతటా దొరకును.

హాకల్ బెరిపిన్
వెల రూ. 2-0-0
ఆంధ్రగ్రంథమాల,
మద్రాసు 1.

గానకళాబోధిని
గొప్ప సంగీత గ్రంథము. పిన్నలు, పెద్దలకు గవర్నమెంటు పరీక్షలకు ఉపయోగపడును.
800 పేజీలుగల పుస్తకము. వెల రు. 10/-
బాలసరస్వతీ బుక్ డిపో
కర్నూలు.
అడ్వాన్సులేనిదే ఆర్డర్లు పంపబడవు

మా అన్నయ్య నా కాయలన్నింటిని తిరగవేసి, జాగ్రత్తగా అపరాధ పరిశోధకాగ్రేసరుని ముఖభంగిమతో చూశాడు నేనే పండయితే కొట్టేశానో, అదే పండు తీసి, "అమ్మా చూశావా? వీడు నా మామిడి పండు కొట్టేసి లెక్కకు అక్కడో చిన్నకాయ పడేశాడు చూడు" అన్నాడు అన్నయ్య

'ఏడిసినట్టుగా వుంది ఇదే మన్యాయమట్రా బాబూ, ఆకాయ నాదే' అన్నాను.

'అమ్మ వీడి బుకాయింపు బంగారంగాను, యింకా డబాయింపు గూడనా' అని ఆ పండుమీద వేసిన 8 నెంబరు చూపించాడు ఇప్పటికి తెలిసింది నాకసలుసంగతి మా బొజ్జన్నయ్య తన కాయలెవరూ దొంగిలించకుండా, మార్చకుండా, అంటే పెద్దవాటికి బదులు చిన్నవి రాకుండా, తన మామిడి పండ్లకు కిందికొసను పెన్నుతో నంబర్లు వేసుకున్నాడన్నమాట!

దొరికిన దొంగేం చేస్తాడు చెప్పండి! తలవంచుకుని నిలబడ్డాను. ఇంతట్లో అమ్మ అన్నయ్య పళ్లన్నీ చూసి 'ఏరా పెద్దబ్బాయి! యీ పండు ఎక్కడిదిరా' అంది.

'అదే అమ్మా. నాన్నగారూ. నువ్వు కాయలు వాటా వేసినప్పుడు దొర్లి నావాటాదగ్గర కొచ్చిందే. వచ్చిందెలాగా వచ్చిందిగదా అని యింకో చిన్నకాయ అలాగ దొర్లించేశానే' అన్నాడు బొజ్జ అన్నయ్య

"పెధవలు యిద్దరికిద్దరే" అంటూ అమ్మ ఎవళ్లపళ్లు వాళ్లకిచ్చి వెళ్లిపోయింది.



నేనే పండయితే కొట్టేశానో అదే పండుతీసి "అమ్మా చూశావా? వీడు నా మామిడి పండు కొట్టేసి లెక్కకు అక్కడో చిన్నకాయపడేశాడు చూడు" అన్నాడు అన్నయ్య.

రాత్రి భోజనాలదగ్గర అమ్మ యీగొడవంతా నాన్నగారితో చెప్పింది నాన్నగారు "అయితే ఆకాయ నరిసిగాడిదని నీకెలా కనిపెట్టావే" అన్నారు. "ఏం లేదండీ! ఈ పెధవలసంగతి తెలిసే నరిసి మూర్తి కాయల ముచ్చికలు గోటితో గుచ్చానండీ" అంది.

"అందరూ దొంగలే" అని నాన్నగారు నవ్వేశారు. ★